# తిమింగిల గిలం

**అవసరాల నారాయణరావు**



హైదరాబాద్‌లో ఎక్కడికైనా వెళ్ళాలంటే ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్ళాలి!

ఆర్టీసీ బస్సులు మనిషికి సహనాన్ని నేర్పుతాయ్!

మూలుగుతూన్న అవయవాలను మొహాయించి నించోవటం వస్తుంది!

ఇంకోపాటి కూడా నేర్పుతాయ్.

పనికి రాకుండగా పోయిన కాలం విలువను కట్టుకోవటం తెలుస్తుంది.

ఆవేళ ఆదివారం;

ఆదివారం నాడు స్కూళ్ళూ, కాలేజీలూ, ఆఫీసులూ దుకాణాలూ — వీటన్నింటికీ సెలవ్.

ఆర్టీసీ బస్సులు చాలా వాటికి కూడా సెలవ్.

యూనివర్శిటీలో మధ్యాహ్నం రెండు గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలేవో వున్నాయ్.

భోజనం చేసి, పాన్ నములుకుంటూ కోఠీదవాఖానాకు ఎదురుగా వున్న నంబర్ త్రీ బస్ స్టేజి దగ్గరకు వెళ్ళాను.

ఒక రైలు జనం వున్నారక్కడే.

రైలెక్కే వాళ్ళు క్యూలో నించోరు. నేనూ నించోలేదు.

'కాళ్ళూ నడుం పడిపోతున్నాయ్; కాస్సేపు దిగుతల్లీ!' చంకనున్న రెండేళ్ళ పిల్లను కిందికి దింపి పేవ్‌మెంట్ రాతి కట్టు అంచుమీద ఉస్సూరంటూ చతికిలబడిందో పిల్లల తల్లి.

'పొద్దు పోతుంది పదండ్రా! ఎంత సేపని, పడిగాపులు పడతాం యిక్కడ' ముందూ వెనకా ఆడుతూన్న మధ్యతరగతి మొగుణ్ని పెళ్ళాం రిక్షా బేరం ఆడమని కొరుక్కు తింటోంది.

'ఎల్లుండి కాని జీతాలు రావ్, రేపు పాలకో' పెళ్ళాం చెవిలో సోషలిజాన్ని వల్లించాడు మొగుడు.

'ధరమాత్ములు ... వంటోడి పాలకు నయాపైసా దానం సెయ్యండయ్యా!' చంకనున్న ఏడాదిన్నర కుర్రాణ్ని చూపించి ప్రణాళికలకు ప్రతిరూపంగా వున్న వో తల్లి మనిషి మనిషికీ వెళ్ళి చెయ్యి జాస్తోంది.

'పో...ప్పో!' కూటికి గుడ్డకి కరువు లేని కోతల్లో కూడా ఏమి లేదని కసితీ కొడుతున్నారు కొందరు స్వాప్నికులు.

సూటూ, బూటూ, హ్యాటూ వేసుకుని ఒక బిర్లా సోషలిజానికి అందకుండగా ఆ దరిన రోడ్డుమీద పారిపోతున్నాడు చాడ్జిలో!

'దిగిం తర్వాత నీ కారును మా చెమటతో కడిగిపెడతాం లేరా! ... మాకు కొంచెం లిఫ్ట్ యివ్వరా బాబూ!' తెల్లప్యాంటూ, గళ్ళ ళ్లాకూ తొడుక్కుని నా ప్రక్కన నించున్న వో కాలేజీ స్టూడెంట్ చిన్న జోక్ విసిరాడు.

పదినిముషాల క్రితం తన మొగుడు బేరమాడి వొదిలేసిన రిక్షాలో, అంత వరకూ తన ప్రక్కన నించున్న చిలకా గోరింకల కొత్త జంట చటుక్కున ఎక్కి కూర్చుని వెళ్ళిపోతూంటుంటే దిష్టి తగిలేలా చూస్తూ నించుంది మధ్య తరగతి వాడి పెళ్ళాం.

యూనివర్శిటీలో ప్రోగ్రాం రెండు గంటలకే!' —

జ్ఞాపకం వచ్చి, ప్రక్కనున్న గళ్ళ ళ్లాకు స్టూడెంట్ని టైమడిగాను.

'ఇంకో ఘంట మనం యిక్కడ నించుంటే, యూనివర్శిటీలో శ్రముండి ఇంక కూర్చోనక్కర్లేకుండగా, వెళ్ళిపోయే వాళ్ళతో కలిసి మనమూ వెళ్ళిపోవచ్చు ఎంచక్కా!' - అన్నాడు రిస్టు పైకి తిప్పి చూసుకుని.

ప్రోగ్రాంకు వెళ్ళదలచుకున్న వాళ్ళం అంతా నవ్వుకున్నాం.

అంతలోనే...

'అదిగో మన డొక్కు వస్తోంది!' గళ్ళ ళ్లాకు స్టూడెంట్ అరిచాడు.

స్త్రీల కళాశాల కెదురుగా వున్న ట్రాఫిక్ అయిలాండ్ దగ్గర మలుపు తిరుగుతోంది ఆర్టీసీ బస్.

బస్సులో రెండు రెట్ల జనం!

మా వొంటిమీది గుడ్డల్ని రాసుకుంటూ ఆగింది బస్సు.

ఒక్క ఉరుకు ఉరికారందరూ బస్సు మీదికి.

ఫుట్‌బోర్డు ముందు వో చిన్న కురుక్షేత్రం!

నేనూ యుద్ధంలోకి ముందు వురికిన వాణ్నే. కాని, చివరి క్షణంలో ఉత్తర కుమారుణ్నై పోయాను.

వెనకకు వచ్చేసి, తేనె పట్టులో యీగల్లా ఒకరిమీద ఒకరు పడి తన్నుకుంటూ, ఫుట్‌బోర్డు మీద వేళ్ళాడుతున్న జనాన్ని చూస్తూ నించున్నాను.

ఇంతసేపూ ఎక్కడుందో, ఇందాకటి ముసిల్ది, చటుక్కున వచ్చి, వో ముసలాయన్ని మోచేత్తో ఒక్క తోపు తోసి పడగొట్టి, తెప్పుమని అరిచేలా ఇద్దరి పిల్లల్ని తొక్కేసుకుంటూ, కుమ్మరి పురుగు మట్టిని దొల్చుకుంటూ భూమిలోకి జొరబడినట్టు గుంపులోకి జొరబడింది.

ఎక్కుతూన్న జనం యింకా ఎక్కుతూండగానే, గంట లాగును గుంజేశాడు కండక్టర్.

కంయు చప్పుడు యింకా కప్పులో వుండగానే బస్సును ముందుకి వురికించేశాడు డ్రైవర్.

బరువుగా పోతూన్న బస్సును చూస్తూ అలాగే నించున్నానక్కడ.

పదిబారల దూరంలో, రోడ్డు మీద పిల్లాకొట్టుకున్న ఆ ముసిల్ది చటుక్కున కనిపించింది.

'అరే!...ఈ మనిషి యిక్కడే వుండి పోయిందే!' ఆశ్చర్యపోయాను.

వెనక్కి తిరిగి తిరిగి మరీ చూస్తూ, పేవ్‌మెంట్ వారే ఎగుసుకుంటూ నా వైపు వస్తోంది.

'ఏం అమ్మా! జొరబడినట్లే జొరబడి ఆఖరికి దిగబడిపోయావ్?' అంటూ పరామర్శించాను, దగ్గర కొచ్చాక.

'ఏం సెయ్యాలయ్యా! నంటోడు వూపిరాడక బెక్కు బెక్కుమంటా వున్నాడు. ఇంకో మోటర్లో పోవచ్చులే గందా అని దిగబడిపోతి.'

నాకు సమాధానం చెబుతూనే, పమిటి కిందనుంచి చీరకట్టు దగ్గర చెయ్యిపెట్టి.

'మంచి సేతిగడియారం ఒహటున్నాది, తీసుకుంటావా అయ్యా?' వోసారి అటూ యిటూ చూసి, చేతిని యివతలకు తీసి, తన గుప్పెట్లోవున్న గడియారాన్ని నాచేతిలో పెట్టింది.

గతుక్కు మన్నాన్నేను.

ఫ్యావర్‌లూబా స్టెయిన్‌లెస్ స్టీల్ క్యాలెండర్ వాచీ.

పొన్నచెట్టు ఆకుల మధ్యనుంచి సూర్య కిరణాలు సూరుంబరు నూలు దారాల్లా వస్తుండగా, ఏటవాలుగా, నా చేతిలోవున్న గడియారంమీద పడి, అది తళ తళ మెరుస్తోంది. సెకండుహ్యాండు చురుక్కైన గానుగెద్దులా తిరుగుతోంది.

కీ—రాడ్‌కి ముందు, డయల్ అంచున వున్న చిన్న చదరంలోంచి ఎర్రరంగులో ఇరవై రెండు అంకె కన్పిస్తోంది.

వాచీ లెదర్‌స్ట్రాప్ మాత్రం ఒక్కపక్క సగం తెగివుంది.

'ఎక్కడిది నీకీవాచీ?' వాచీ తిరగా మరగా తిప్పిచూస్తూ అడిగాను.

'ఆళ్ళ అయ్యదయ్యా!' చంకనున్న కుర్రాడివైపు చూపించింది.

'వీళ్ళయ్య ఏం చేస్తున్నాడు?' వాచీని చెవిగూబకు ఆడించి పెట్టుకుంటూ అడిగాను.

'కలాసీ అయ్యా!'

వోసారి వెనక్కు తిరిగి చూసింది.

'వాచీ చేతికి కట్టుకుని మరీ కలాసీ పని చేస్తాడా వీళ్ళయ్య?'

ఆ అమ్మ ఉలిక్కిపడింది.

'కాదయ్యా!' అంతలోనే మళ్ళీ సర్దుకుని, అంది 'ఇశాకపట్నం వోడరేవులో ఈళ్ళయ్య పనిసేత్తా వుండేవాడు. అక్కడ వోదొర ఆళ్ళదేశం ఎల్లిపోతా, ఈడికి యిది బహుమతి యిచ్చేసి పోయిండట.'

'వారేవ్వా!...' నవ్వుతూ అడిగాను అది సరేగాని, ఈబెల్టు యిక్కడ ఇలా సగానికి తెగిపోయి వుందేం?'

'అఖ్ఖర్లేని బేరం ఎందుకు సేత్తావ్, తే!' గుడ్లురుముతూ చూస్తూ, నాచేతిలోవున్న గడియారాన్ని చటుక్కున గుంజేసుకుని చీరకట్టు దగ్గర దోపేసుకుంటూ, బస్సుపోయిన వైపు చరచర నడుచుకుంటూ వెళ్ళిపోతూంది.

పాతిక ముప్ఫయ్‌బారల దూరం వెళ్ళివుంటుంది.

అంతలో పేవ్‌మెంట్‌మీద పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ అట్నుంచి వో యువకుడు వస్తున్నాడు.

ముప్ఫయ్ ఏళ్ళు వుంటాయ్ బాగా ఒడ్డూ, పొడుగు వుంటాడు, నీలిరంగు నిలువుచారలున్న తెల్లటెర్రిలిన్ షర్టును పలకరంగు వులెన్ ప్యాంట్‌లో టక్ చేసుకున్నాడు. క్రాఫింగ్ నున్నగా దువ్వుకున్నాడు. ఎండ కళ్ళద్దాలు పెట్టుకున్నాడు. ఎడంచేతిలో గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్ ప్యాకెట్టూ, అగ్గిపెట్టె వున్నాయ్. పెద

# తిమింగిలగిలం

పిగిరంత వేళ్ళాడుతోంది.

ఆ పెద్దమనిషి కాళ్ళకు అడ్డంపడి చీరకట్టులో దోపుకున్న వాచీతీసి చూపించింది.

వాచీని చూస్తూనే అతగాడి మొహం వికసనవృత్తో విప్పారింది.

హుషారుగా ఒక్కసారి దమ్ములాగి, పొగను గుప్పున వదిలేస్తూ, వాచీని ఒకసారి పరీక్షగా చూసి, ప్యాంట్ జేబులో పెట్టేసుకుని, అదే జేబులోంచి నోటు తీసి ఆ ముష్టిదానిచేతిలో కుక్కి, హడావుడిగా పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వచ్చేస్తున్నాడు.

'ఏటయ్యా?, అయిదు రూపాయలు సేతిలో పెట్టావా?' నోటున్న చేతిని ముందుకిచాచి పరుగులాంటి నడకతో వెంటబడింది ముష్టిది.

'ష్...షో!' కసిరి కొట్టాడా పెద్దమనిషి.

'నా గడియారం నాకిచ్చెయ్.'

అతగాడు పట్టించుకోలేదు, తన ధోరణిలో తాను వచ్చేస్తున్నాడు.

'ఏటి అఘరానా?' చటుక్కున ఆ పెద్దమనిషి చొక్కాపట్టుకుంది వెనకొతబ్బించి ముష్టిది.

చేపలా గిరుక్కునతిరిగి, ముష్టిదాని చెంప పగిలేటట్టు తీసిపెట్టి ఒక్క లెంపకాయ కొట్టాడతను.

'గడియారం యిచ్చి మరీ కదులు!' ఓప్రక్క చేత్తో చెంప తడుముకుంటూనే పురిమింది. చొక్కామాత్రం వదల్లేదు.

దాని చొరవకు నేను నిశ్చేష్టుణ్ని అయ్యాను.

'ఇంతలో చుట్టూ జనం మూగెయ్యటం మొదలుపెట్టారు.

'బిడముండ, పాపం, బొసిలో! ... పోయిందనుకున్న తన్నా వాచీ మళ్ళీ దొరికింది. అంతేచాలు అని, సంతోషం కొద్దీ అయిదు రూపాయలు చేతిలో పెడితే పోక. పైగా చొక్కా పట్టుకుంటావుటే బద్మాష్!' నిప్పు కురిపిస్తున్న గుడ్లతో పట్టుకుని, వెనక నుంచి ముందుకి ప్రూనికతో ఒక్క గుంజు గుంజి, నేలమీద విసిరికొట్టి, బూటు కాళ్ళతో పిక్కబలం కొద్దీ తన్నటం మొదలుపెట్టాడా పెద్దమనిషి.

నా చెట్లుకాయత్తు మించి, ఇంకో పొట్టకు కరిచిపెట్టి పట్టుకుని పిల్ల కోతిలా, తల్లి పదువును గట్టిగా కౌగలించుకున్న ముష్టిదాన్ని కొడుకు ఒకటే ఏడుపు.

తన వాచీని కొట్టేసిన దానికి అయిదు రూపాయలు ధర్మం చెయ్యటంలో ఆ పెద్దమనిషి చూపించిన ఔదార్యానికి ముగ్ధుణ్నై, అతడి ఉన్నత సంస్కారాన్ని ఆంతరంగికంగా అభినందించాను.

'ఈ మధ్య బస్సుస్టాండుల్లోనూ, రైల్వేస్టేషన్లలోనూ ఎక్కడ చూసినా ఇలా మరీ ఎక్కువైపోయింది...

జనం రద్దీగా వున్నప్పుడు చూసి, నిజంగా ప్రయాణం చేసేవాళ్ళలా గుంపులోకి జొరబడటం, జొరబడినట్లే జొరబడి అదను చూసుకుని జేబులు కత్తిరించి పర్సులు కాజెయ్యటం, స్ట్రాపులు కోసి వాచీలు కొట్టెయ్యటం... ఒకటేవిటి?... ఏది అందితే అదీ.' చుట్టూ మూగిన జనంలోంచి ఎవరిదో కంఠం అక్కసు కక్కుకుంది.

'అలా చూస్తారేవిటి? తన్నండి బాగా బుద్ధి వచ్చేలా చావ తన్నండి!' ఆవేశంతో మరొక కంఠం.

అంతే. అక్కడ వున్న జనం అంతా మూక ఉమ్మడిగా ఒక్కసారిగా ఆ ముష్టిదానిమీద కొండ విరిగి మీద పడ్డట్టు, విరుచుకుపడ్డారు.

వాళ్ళూ అలా విరుచుకు పడగానే, బట్టలకయిన మట్టిని వేళ్ళతో జాగ్రత్తగా దులుపుకుంటూ జనంలోంచి బయటకు వచ్చి, ఆ దారిన ఖాళీగా వెళ్ళిపోతూన్న ట్యాక్సీని ఆపి, చటుక్కున అందులో ఎక్కి కూర్చుని చక్కాపోయాడా పెద్దమనిషి.

అతనూ అలా వెళ్ళిపోయిన కాస్సేపటికి తలో చెయ్యీవేసిన వాళ్ళందరూ కూడా ఎవరదారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

రెండు చేతులతోటీ నడుం పట్టుకుని 'అమ్మా' అని బాధగా మూలుగుతూ లేచింది ముష్టిది.

దాని పెదవులు చిట్లి రక్తం కారుతున్నాయ్.

దవడమీద అయిదు వేళ్ళూ ఆనవాలు కళ్ళమ్మట నీళ్ళు కారుతున్నాయ్.

ఒళ్ళంతా కొట్టుకుపోయింది.

తాటికాయ పీచులావున్న తల నిండా మట్టి.

తొడుక్కున్న రవిక పీలికలై వేళ్ళాడుతోంది.

లేచి నిలబడుతూనే, 'చంకనున్న కుర్రాడిఒళ్ళంతా ఓసారి తడిమి చూసింది.

పవిటను ప్రక్కకుతప్పించి, రొమ్మును వాడినోటి కందించింది.

కనుబొమలెత్తి, రెప్ప వెయ్యకుండగా తల్లి మొహంలోకి చూస్తూ, వాడు పాలు తాగుతున్నాడు.

తన తల కాళ్ళా దులుపుకుంది.

రక్తం కారుతూన్న పెదవుల్ని పవిట కొంగుతో ఒత్తుకుంది.

'ఎదవ నచ్చినోడు...ఈడికేతులు పడిపోను...ఈణ్ణి పెద్దమ్మోరు మింగెయ్య...

యాసం సూసి సదువుకున్నోడికి మల్లే కానొస్తే, సూపించాం. నా ఉసురు ఈడి పెళ్ళాం బిడ్డలకు తగలకపోదు...'

దెబ్బతగిలిన కాలును కుంటుకుంటూ, నా ముందునుంచి పోయింది ముష్టిది.

అర్ధగంట అయింది.

నే నింకా అక్కడే నించున్నాను.

బడి వాడివైపునుంచి ఓ ఆటోరిక్షా దూసుకుంటూ వచ్చి, హఠాత్తుగా నా ముందు ఆగింది, పేవ్‌మెంట్ అంచుకి మూరెడు దూరంలో.

తెల్లప్యాంటూ, గళ్ళ శ్లాకూ తొడుక్కున్న కాలేజీ స్టూడెంట్ అందులోంచి ఆత్రంగా కిందికి వురికాడు.

పరీక్ష తప్పిన విద్యార్థి మొహంలా వుంది అతడిమొహం. ఇందాకటి ఉత్సాహం, ఉల్లాసం మరి ఏమైపోయాయో క

కిందికి ఉరుకుతూనే అతడు చుట్టూ నేలమీద అంతా పరీక్షగాచూడటం మొదలుపెట్టాడు.

'ఏమిటలా చూస్తున్నారూ?' అదుర్దాగా అడిగాను.

'ఎ...క్క...డ ప...డి...పో...యిం...దో, ఎ...లా...ప...డి...పో...యిం...దో కా...సే,' లంఖణాలు చేస్తూన్న వాడి స్వరంలా వుంది అతడి స్వరం 'నా రి...స్టు...వా...చీ ప...డి...పో...యిం...దండీ!'

వేళ్ళు రెండూ స్వగ్లో పెట్టిపట్టు